కారులో షికారుకెళ్ళే పాల బుగ్గల పసిడి దానా... బుగ్గ మీద గులాబి రంగు ఎలా వచ్చెనో చెప్పగలవా...

కారులో షికారుకెళ్ళే పాల బుగ్గల పసిడి దానా... బుగ్గ మీద గులాబి రంగు ఎలా వచ్చెనో చెప్పగలవా...

నిన్ను మించిన కన్నెలెందరో మండుటెండలో మాడిపోతే.... ||2||

వారి బుగ్గల నిగ్గు నీకు వచ్చి చేరెను తెలుసుకో...

కారులో షికారుకెళ్ళే పాల బుగ్గల పసిడి దానా... నిలిచి విను నీ బడాయి చాలు తెలుసుకో ఈ నిజా నిజాలు...

చలువరాతి మేడలోన కులుకుతావే కుర్రదానా....||2||

మెడ కట్టిన చలువ రాయి ఎలా వచ్చెనో చెప్పగలవా....

కడుపు కాలే కష్టజీవులు వడలు విరిచి గనులు తొలచి ....||2||

చెమట చలువను చేర్చి రాళ్ళను తీర్చినారు తెలుసుకో....

కారులో షికారుకెళ్ళే పాల బుగ్గల పసిడి దానా...నిలిచి విను నీ బడాయి చాలు తెలుసుకో ఈ నిజా నిజాలు...

గాలిలోన తేలిపోయే చీర కట్టిన చిన్నదానా....||2||

జిలుగువెలుగుల చీర శిల్పం ఎలా వచ్చెనో చెప్పగలవా....

చిరుగుపాకల బరువు బతుకుల నేతగాళ్లె నేసినారు.... ||2||

చాకిరోకరిది సౌఖ్యమొకరిది సాగదింకా తెలుసుకో....

కారులో షికారుకెళ్ళే పాల బుగ్గల పసిడి దానా...నిలిచి విను నీ బడాయి చాలు తెలుసుకో ఈ నిజా నిజాలు...

www.telugulyrics.org